ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
ఆదివారం 22, మార్చి 2026

# వేములవాడలో మల్టీ జోన్ - 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు.

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 21** ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర ఆలయంలో మల్టీ జోన్ - 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శనివారం రోజున స్వామి వారికి ఐజిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఆలయానికి మల్టీ జోన్ -1ఐజిపి వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ ఈ.ఓ రమాదేవి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐజిపి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తారని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆలయ ఈ. ఓ



రమాదేవి,వేములవాడ,సిరిసిల్ల,డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు..

# తల్లి లేని అనాధను మా తండ్రిని కాపాడండి కుమారుడు శ్రీనాథ్



**ముస్తాబాద్/ మార్చ్ 21 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పల్లాటి రాజయ్య కు నిన్న రాత్రి పక్షవాతం రావడంతో సిద్దిపేటలోని లోహిత్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు వీరిది చాలా బీద కుటుంబం చేతిలో చిల్లిగవ్వలేక దాతల సహాయం కొరకు ఎదురుచూపులు అమ్మ తోబుట్టువులు లేని అనాధను మా నాన్నకు ఆర్థిక సహాయం చేసి కాపాడండి అంటూ చేతులెత్తి వేడుకుంటున్నా కుమారుడు శ్రీనాథ్ గతంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మా అమ్మ కు లక్షల రూపాయలను అప్పులు చేసి హాస్పిటల్లో పెట్టిన చివరకు అమ్మ,అక్క,అన్న, మరణించడం జరిగింది చివరగా మేమిద్దరం ఉన్నాం అనుకుంటే మా నాన్నకు పక్షవాతం వచ్చి హాస్పిటల్లో చేరి చికిత్స పొందుతున్నారు దయచేసి అందరూ మీకు తోచిన ఆర్థిక సహాయం అందించి మా నాన్నను కాపాడాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను సహాయం అందించాల్సిన ఫోన్ నెంబర్ . 9618751687. ఫోన్ పే పల్లటి రాజయ్య

## ఆర్థిక సహాయం అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు

**ముస్తాబాద్/ మార్చ్ 21 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పల్లాటి రాజయ్య కు పక్షవాతం వచ్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో లోహిత్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పల్లాటి రాజయ్యకు మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు ఈ సందర్భంగా బాధిత కుటుంబం మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# శ్రీరామనవమి వేడుకలకు ఘన ఏర్పాట్లు.. జిల్లా అధికారులతో ఈవో రమాదేవి సమీక్ష



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 21** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో జరగబోయే శ్రీరామనవమి ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి తేది 19-03-2026 గురువారం నుండి చైత్ర శుద్ధ నవమి తేది 27-03-2026 శుక్రవారం వరకు వసంత నవరాత్రోత్సవాలు ఏకాంతంగా నిర్వహించబడనున్నాయి. చైత్ర శుద్ధ నవమి రోజైన 27-03-2026 శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి ఈరోజు భీమేశ్వర సదన్ మీటింగ్ హాల్ లో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగాక్యూలైన్లుచలివేంద్రాలు, పందిళ్లుత్రాగునీరు, మజ్జిగ పంపిణీఅన్నప్రసాదం పంపిణీభారీ ప్రవేశ ద్వారాలు (గేట్లు)విద్యుత్ దీపాల అలంకరణకూలర్లుకళ్యాణ వేదికను రంగురంగుల పూలతో అలంకరణ తో పాటు హెల్త్ క్యాంపులు, ఫైర్ ఇంజిన్ సదుపాయం, ప్రత్యేక బస్సులు, సేవా సమితుల సహకారం, పారిశుభ్రత ఏర్పాట్లు, భద్రత కోసం పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు.

# సర్వాంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- నూతన విద్యుత్ స్తంభాల పనులను పరిశీలించిన విప్**

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 21** సర్వాంగ సుందరంగా వేములవాడ పట్టణాన్ని తీర్చి దిద్దుతానని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి నుండి ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, సుమారు 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల అత్యాధునికమైన నూతన స్తంభాలను మంజూరు వేయడం జరుగుతుందని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ లైన్ల నిర్వహణ సులభతరం కావడమే కాకుండా పట్టణ సుందరీకరణ పెరుగుతుందని అన్నారు...త్వరితగతిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేస్తామని తెలిపారు..





## ఇస్లాం నగర్‌లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు: పాల్గొన్న 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్






**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 21** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఇస్లాం నగర్‌లో రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో స్థానిక కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముస్లింలు నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు నిరంతర ప్రార్థనలు మరియు జకాత్ వంటి దానధర్మాలు చేస్తూ ఆత్మశుద్ధి క్రమశిక్షణ దైవభక్తిని పెంపొందించుకుంటారని కొనియాడారు. ఈ పవిత్ర మాసం ముగింపులో జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ పండుగ సమాజంలో సహనం దయ కరుణ మరియు సత్యం వంటి ఉన్నతమైన గుణాలను పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. ముఖ్యంగా రంజాన్ పండుగ నిరుపేదలకు సహాయం చేయడం మరియు పరస్పర గౌరవం చూపించడం ద్వారా సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ పండుగ ముస్లిం సోదరులందరి జీవితాల్లో శాంతి సంతోషం మరియు అభివృద్ధిని నింపాలని లావణ్య శ్రీనివాస్ కోరారు.

## వేములవాడలో ఘనంగా రంజాన్ వేడుకలు: ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 21** వేములవాడ పట్టణ ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం త్యాగం, సహనం మరియు సమానత్వానికి ప్రతీక అని కొనియాడారు. వేములవాడ ముస్లిం సోదరులు పదేళ్లుగా ఎదురుచూస్తున్న షాదీఖానా నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరు చేశామని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కోటి 15 లక్షల కుటుంబాలకు జీవిత బీమాతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. అల్లా ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల రక్షణకు అఖిల పక్షం విన్నపం








**రుద్రాంగి మండలం/ ప్రజా దివాస్ మార్చి 21** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న మంగలి కుంట ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ అఖిల పక్ష నాయకులు ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1995లో కళాశాల అవసరాల కోసం సుమారు 3 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ స్థలానికి సరైన హద్దులు మరియు ఫెన్సింగ్ లేకపోవడంతో ఆక్రమణలకు గురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేసి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆ స్థలాన్ని కళాశాల అవసరాలకే కేటాయించాలని అధికారులను కోరారు. కళాశాల స్థలానికి తక్షణమే హద్దులు ఏర్పాటు చేసి రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రుద్రంగిని విద్యా హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మరియు రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని అఖిల పక్ష నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

